బీఆర్ఎస్‌కు కార్యకర్తలే బలం

- ప్రజలు మెచ్చిన నాయకుడు కేసీఆర్
- ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం
- జెండా ఎగురవేసిన జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం, బలగం అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను దాస్యం ఎగురవేశారు. పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన ఘనత బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధనకు కృషి చేశామని తెలిపారు. కార్యక్రమంలో మండలి డిప్యూటీ స్పీకర్ బండా ప్రకాశ్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, వాసుదేవారెడ్డి, కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, మర్రి యాదవరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీవి బూటకపు హామీలు

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా

ఆత్మకూరు, ఏప్రిల్ 27 : కాంగ్రెస్, బీజేపీలవి బూటకపు హామీలని, ఆ పార్టీలను నమ్మి మళ్లీ మోసపోవద్దని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం కటాక్షపురం, హౌసుబుజుర్గు, నీరుకుళ్ల, పెంచికల్‌పేట, చౌళ్లపల్లి, కొత్తగట్టు, మల్కపేట, గూడెప్పాడ్, ఆత్మకూరు, తిరుమలగిరి గ్రామాల్లో కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫేక్ కేసులు, లీకులు తప్పా కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాదన్నారు. నీళ్లులేక పొలాలు ఎండిపోతుంటే ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మత రాజకీయాలకు బీజేపీ పెట్టింది పేరన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. దమ్ముంటే రైతుబంధు, కౌలు రైతుకు రూ.15వేలు, కూలీలకు రూ12వేలు, రూ.4వేల పెన్షన్, వడ్లకు రూ.500 బోనస్, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం, రూ.500 గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, విద్యార్థులకు రూ.5లక్షల భరోసా కార్డు, రూ.2 లక్షల రుణమాఫీ, తులం బంగారం ఇచ్చి ఈ ఎన్నికల్లో ఓట్లు అడగాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, ఆత్మకూరు టౌన్ అధ్యక్షుడు పాపని రవీందర్, నాయకులు బొల్లెబోయిన రవియాదవ్, సావురే రాజేశ్వర్‌రావు, వీర్ల వెంకటరమణ, వంగాల భగవన్‌రెడ్డి పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో శివాని ప్రతిభ

అర్విన్, అఖిల్, పృథ్వీరాజ్, బన్ని, మనోజ్

హసన్‌పర్తి, ఏప్రిల్ 27: జేఈఈ మెయిన్స్-2024 ఫలితాల్లో శివాని కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. కే పృథ్వీరాజ్, ఎం మనోజ్, డీ అఖిల్, బీ బన్ని, జీ అర్విన్, బీ ప్రవీణ్, సీహెచ్ అభిషేక్‌నాయక్, జే యాకేశ్, బీ రాజు, ఎం కిశోర్, వీ నాగరాజు, జే యాకు, కే అఖిల్, వీ పవన్, జే అనంతరాజ్, పీ సిద్ధార్థ, బీ నోయల్, బీ ఉర్మిళ, జే అనన్య, ఎన్ బాలాజీనాయక్, జీ రేవంత్, బీ గాయత్రి, బీ వినయ్, బీ వాసవి, ఎస్ జస్వంత్, బీ నిఖిల్, జీ అనుషా ర్యాంకులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ టీ స్వామి తెలిపారు. కొన్నేళ్లుగా తమ కళాశాల కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాళ్లు జీ సురేందర్‌రెడ్డి, వీ చంద్రమోహన్, డైరెక్టర్ టీ రాజు, ఎన్ రమేశ్, ఏ మురళి, వీ సురేశ్, ఎస్ సంతోష్‌రెడ్డితో కలిసి కరస్పాండెంట్ అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

బిజినెస్ ఆఫర్

★ స్త్రీ/పు అవకాశం తక్కువ పెట్టుబడితో 25 రకాల వెజ్-నాన్ వెజ్ పచ్చళ్ళు షాపును మీ ఏరియాలో స్థాపించి నెలకు 30 వేలు ఆపైన ఆదాయం పొందండి. సెల్: 8143909459.
NTW-323248

శ్రీక్రిష్ణ ఆయుర్వేదిక్ క్లినిక్ & మెడికల్ స్టోర్స్

★ కన్సల్టేషన్ సమయం: ప్రతి రోజు సా॥ 5 గం.ల నుండి 8.30 ని.ల వరకు మరియు ప్రతి ఆదివారం ఉ॥ 10 గం.ల నుండి రా॥ 8.30 ని.ల వరకు.
Dr. A. APARANJI MD (Ayu),
Cell: 8106820311, 9676729606
NTW-323305

CHANGE OF NAME

I, VELUPULA KARUNAKAR (New Name), previously called VELPULA KARUNAKAR (Old Name), resident of H.No. 23-6-69/6/2, Vinayaka Colony, Shayampet, Hunter Road, Hanumakonda Dist.-506001, T.S., India. and solemnly declare.

PLOT FOR SALE

★121 గజాలు ప్లాటు 3 లక్షలు, EMI రూ. 10,000/- ప్రతి నెల ఒకరికి ప్లాటు, ఎలక్ట్రిక్ స్కూటర్, గోవా టూర్ ఉచితంగా పొందండి. ఫోన్: 9128245456.
NT-97222

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర॥ 6281476205, 9440325526
KMM_11634

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

బస్సు యాత్రను జయప్రదం చేయాలి

- మాయమాటలతో బురిడీ కొట్టిస్తున్న సీఎం రేవంత్
- పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, ఏప్రిల్ 27: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆదివారం వరంగల్ జిల్లాకేంద్రానికి చేరుకోనున్న తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ బస్సు యాత్ర, రోడ్‌షోను జయప్రదం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం బీఆర్ఎస్ శ్రేణులతో తెలంగాణ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, పాలకుర్తి నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్‌తో కలిసి ఎర్రబెల్లి సదస్సు నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని దయాకర్‌రావు కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల ప్రచార సభల్లో మరోమారు తన మాయమాటలతో బురిడీ కొట్టించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. సిరిసంపదలు, పచ్చని పంటలతో తులతూగుతున్న తెలంగాణలో కరువును తెచ్చిన ఘనత కాంగ్రెస్ సర్కార్‌కే దక్కిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను అఖండ మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ మండల శ్రేణులు అహర్నిశలు కృషి చేయాలని కోరారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన వివాహాలకు దయాకర్‌రావు హాజరయ్యారు. అలాగే, పలు గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను కలిసి పరామర్శించారు. సమావేశంలో జడ్పీటీసీ రంగు కుమార్, పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, ఆకుల సురేందర్‌రావు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాలకు పరామర్శ

ఐనవోలు: మృతుడి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఐనవోలు మండల ఇన్‌చార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. కక్కిరాలపల్లికి చెందిన కే కొమురయ్య ఇటీవల మృతి చెందగా, సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావుతో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను ఎర్రబెల్లి పరామర్శించారు. ఆయన వెంట నాయకులు అరూరి ఏలియా, పొన్నం రాజు, మాజీ సర్పంచ్ కే స్వామి, కే సంపత్, వరంగంటి రాములు, కాటబోయిన కుమారస్వామి, కార్యకర్తలు ఉన్నారు.

పోలింగ్ ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలి

వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య

హనుమకొండ: మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఖిలావరంగల్, ఏప్రిల్ 27: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వచ్చే నెల 13న నిర్వహించనున్న పోలింగ్‌కు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో శనివారం సంబంధిత అధికారులతో పోలింగ్ ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఓటర్ల సమాచార చీటీల పంపిణీ పక్కాగా నిర్వహించేందుకు జిల్లాస్థాయి అధికారులను పర్యవేక్షణాధికారులుగా నియమించినట్లు చెప్పారు. పోలింగ్ చీటీలు ప్రతి ఓటరుకు వచ్చే నెల 8లోగా అందించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్వో శ్రీనివాస్, ఆర్అండ్‌బీ అధికారి జితేందర్‌రెడ్డి, ఏఎంసీ కార్యదర్శి రాజేందర్ పాల్గొన్నారు.

ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలి

పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. శనివారం కలెక్టర్ తన చాంబర్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల కన్స్యూమర్ సమాచార కేంద్రం ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. హనుమకొండ, వరంగల్ సమాచారం కేంద్రాల అధ్యక్షులు డాక్టర్ ఠాకూర్ రతన్‌సింగ్, గిరగాని సుదర్శన్‌గౌడ్, కడిమ్యాల శ్రీనివాస్‌రావు, ప్రభాకర్, వసంత పాల్గొన్నారు.

ఓటింగ్ శాతం పెంచాలి : కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ : పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్లను చైతన్య పర్చే కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతంలో ఓటరు చైతన్య కార్యక్రమాలు రెండు వారాల్లో విరివిగా చేపట్టాలని సూచించారు. కరపత్రాలు, హోర్డింగ్‌లు తదితర ప్రచార సాధనాలను వినియోగించాలని సూచించారు. ఈ నెల 28వ తేదీన మహిళా సంఘాలతో ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఆర్డీవోలు నారాయణ, వెంకటేశ్, స్వీప్ కమిటీ సభ్యులు డీపీవో లక్ష్మీ రమాకాంత్, ఐఅండ్ పీఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ భానుప్రసాద్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, డీఈవో అబ్దుల్ హై, డీఎంహెచ్‌వో సాంబశివరావు, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, బల్దియా డిప్యూటీ కమిషనర్ రవీందర్, డీఐఈవో గోపాల్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్, మెప్మా డీఎంసీ రజితారాణి పాల్గొన్నారు.

జూన్‌లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి..

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్నఅభివృద్ధి పనులను పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. పాఠశాలల్లో మే 20వ తేదీలోగా మైనర్ రిపేర్లను పూర్తిచేయాలన్నారు. అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాసరావు, సీపీవో సత్యనారాయణరెడ్డి, డీసీవో నాగేశ్వర్‌రావు, మున్సిపల్ ఈఈ రాజయ్య, బీసీ వెల్ఫేర్ డీడీ రాంరెడ్డి, మైనారిటీ వెల్ఫేర్ డీడీ శ్రీను పాల్గొన్నారు.

పోలింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలి

వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి

ర్యాలీలో పాల్గొన్న ఆర్పీలు

కాశీబుగ్గ, ఏప్రిల్ 27: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు మెప్మా సిబ్బంది శక్తివంచన లేకుండా కృషి చేయాలని వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి సూచించారు. ఆర్పీలకు అవగాహన కల్పించేందుకు కాకతీయ మెడికల్ కళాశాల సెమినార్ హాల్‌లో శనివారం వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని వరంగల్ తూర్పు-106కు సంబంధించి సిస్టమెటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్-2024) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వరంగల్ జిల్లావ్యాప్తంగా ఓటర్లలో చైతన్యం తెచ్చేందుకు కళాజాత బృందాల సహకారంతో ఆటపాటలు, రంగోలి, మెహందీ, ముగ్గుల పోటీల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాన్నారు. బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మెప్మా సిబ్బంది, ఆర్పీలు రాజకీయ పార్టీలు నిర్వహించే ఎన్నికల ర్యాలీలు, సమావేశాల్లో పాల్గొనొద్దన్నా రు. అనంతరం ఆర్పీలతో ఎన్నికల ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. జిల్లా నోడల్ అధికారి సత్యవాణి, మెప్మా పీడీ బద్రూనాయక్, తూర్పు స్వీప్ నోడల్ అధికారి కోలా రాజేశ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, తహసీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, టీఎంసీ రమేశ్, మెప్మా, సీఈవోలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహణకు చర్యలు

హనుమకొండ, ఏప్రిల్ 27 : వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలను కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. సమావేశంలో ఆర్డీవోలు నారాయణ, వెంకటేశ్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, డీటీ రామకృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవీ శ్రీనివాస్‌రావు, రావు అమరేందర్‌రెడ్డి, శ్యామ్ సుందర్, ప్రవీణ్ కుమార్, రజినీ కాంత్, మణి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బంగారంతో సూక్ష్మ నటరాజస్వామి శిల్పం

అజయ్‌కుమార్

గిర్మాజీపేట, ఏప్రిల్ 27: వరంగల్ నగరానికి చెందిన అంతర్జాతీయ సూక్ష్మ శిల్పి మట్టెవాడ అజయ్‌కుమార్ సూది రంధ్రంలో పట్టేలా నటరాజస్వామి శిల్పాన్ని బంగారంతో చెక్కి అద్భుతాన్ని సృష్టించాడు. 700 మైక్రాన్ల ఎత్తు, 550 మైక్రాన్ల వెడల్పుతో నటరాజస్వామి సూక్ష్మ శిల్పాన్ని అజయ్‌కుమార్ 24 క్యారెట్ల బంగారాన్ని ఉపయోగించి తయారు చేశాడు. ఈ సూక్ష్మ శిల్పాన్ని మైక్రోస్కోప్ సహాయంతోనే చూడాలని తెలిపారు. ఈ శిల్పం తయారీకి 145 గంటల సమయం పట్టిందన్నారు. ఈ శిల్పాన్ని వచ్చే నెల 2 నుంచి 5వ తేదీ వరకు దుబాయ్ వరల్డ్ ట్రెండ్ సెంటర్‌లో జరుగనున్న పదో అంతర్జాతీయ ఆర్ట్ దుబాయ్-2024 ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించనున్నట్లు అజయ్‌కుమార్ తెలిపారు.

సూది రంధ్రంలో 24 క్యారెట్ల బంగారంతో తయారు చేసిన నటరాజస్వామి శిల్పం

కేక్ కట్ చేస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

హసన్‌పర్తి, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను మండలంలోని ముచ్చర్లలో జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పులెట్ల శ్రీధర్, చిర్ర రాజేశ్, కన్నెబోయిన రాజు, చిర్ర సుమన్, రాము, కరుణాకర్, వెంకటేశ్, సతీశ్, రాజేందర్ పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న దిలిబన్

ఎన్నికల ప్రక్రియపై నిరంతర నిఘా

కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకుడు దిలిబన్

రాయపర్తి, ఏప్రిల్ 27: రాష్ట్రంలో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై నిరంతరం పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకుడు ఏ దిలిబన్ తెలిపారు. మండలంలోని కిష్టాపురం క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్‌పోస్ట్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు, రిజిస్టర్లు, సిబ్బంది పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిబ్బంది 24 గంటలపాటు విధుల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు అక్రమంగా తరలిస్తున్న నగదు, బహుమతులు, మద్యాన్ని గుర్తిస్తూ స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట గిర్దావర్ చంద్రమోహన్, సిబ్బంది ఉన్నారు.

క్రషర్లను మూసివేయాలని ఫిర్యాదు

శాయంపేట, ఏప్రిల్ 27 : మండలంలోని తహరాపూర్, పెద్దకోడెపాక, గోవిందాపూర్, ప్రగతి సింగారం గ్రామాల పరిధిలోని గుట్టల్లో బ్లాస్టింగ్‌లు, స్టోన్ క్రషర్లను తక్షణమే మూసివేయాలని కోరుతూ మాజీ జడ్పీటీసీ చల్లా చక్రపాణి, పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్ముల భాస్కర్ శనివారం కలెక్టర్, మైనింగ్ ఏడీ, పరకాల ఆర్డీవో, పరకాల ఏసీపీ, శాయంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్లాస్టింగులతో వస్తున్న దుమ్ముతో ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని, పంటలు దెబ్బతిని రైతులు నష్టపోతున్నారన్నారు. పెద్దకోడెపాక రెవెన్యూ శివారు పరిధిలో పేదలు, దళితులు, బీసీలకు వ్యవసాయం కోసం ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూమిని క్వారీ యజమానులు లాక్కుని అన్యాయం చేశారన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ సర్పంచ్ అబ్బ ప్రకాశ్‌రెడ్డి, మారెపల్లి బుజ్జన్న, దుబాసి కృష్ణమూర్తి ఉన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

వరంగల్, ఏప్రిల్ 27 : అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం ఆమె నగరంలోని అజరా దవాఖాన సమీపంలోని బ్రిడ్జి పనులను పరిశీలించారు. భద్రకాళీ బండ్‌పై పనులను పరిశీలించిన కమిషనర్ సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఉర్సు బండ్‌పై రిటైనింగ్ వాల్, కీర్తి బార్ వద్ద కొనసాగుతున్న స్మార్ట్‌సిటీ పనులను పరిశీలించారు. ఎస్ఈ కృష్ణారావు, ఈఈలు రాజయ్య, సంజయ్‌కుమార్, శ్రీనివాస్, డీఈలు రవికుమార్, రవికిరణ్, ఏఈలు కార్తీక్‌రెడ్డి, శ్రీకాంత్, ముజామిల్, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ వోలేటి పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

దామెర, ఏప్రిల్ 27 : మండలంలోని పులుకూర్తి గ్రామానికి చెందిన ఈదునూరి రాజు(37) అనుమానాస్పదంగా శనివారం మృతి చెందాడు. గ్రామస్తులు వివరాల ప్రకారం.. రాజు రెండు రోజుల క్రితం రేగొండ మండలంలోని ఓ గ్రామానికి వెళ్లాడు. శనివారం చెన్నాపురం సమీపంలో చలివాగు బ్రిడ్జి వైపు ఉండే ఒక డబ్బా సమీపంలో మృతి చెంది ఉన్నాడు. రేగొండ పోలీసులు ఘటనా ప్రదేశానికి చేరుకుని మృతదేహాన్ని పరకాల దవాఖానకు తరలించి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. భార్య లావణ్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

కులం పేరుతో దూషిస్తూ ఒకరిపై దాడి

చెన్నారావుపేట, ఏప్రిల్ 27: కులం పేరుతో దూషిస్తూ వ్యక్తిపై దాడి చేసిన ఘటన ఉప్పరపల్లిలో శనివారం జరిగింది. బాధితుడు మధుకర్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రవికిరణ్, శ్రీను, కరుణాకర్, రాజు పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని మధుకర్‌ను కులం పేరుతో దూషించి దాడి చేశాడు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు. ఈ విషయమై ఎస్సై అరుణ్‌కుమార్‌ను వివరణ కోరగా.. మధుకర్ ఫిర్యాదు చేశాడని తెలిపారు.

గంజాయి విక్రేత అరెస్టు

కాశీబుగ్గ, ఏప్రిల్ 27: గంజాయి విక్రయిస్తున్న శివనగర్‌కు చెందిన కట్రోజు శుక్లాచారిని అదుపులోకి తీసుకున్నట్లు మట్టెవాడ పోలీసులు తెలిపారు. అతడిపై కేసు నమోదు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించామన్నారు. యువత డ్రగ్స్‌కు బానిస కావొద్దని కోరారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

మక్కజొన్న పంట దగ్ధం

నెక్కొండ, ఏప్రిల్ 27: వ్యవసాయ బావులకు వెళ్లే విద్యుత్ లైన్ జంపర్ తెగిపోయి మక్కజొన్న చేనుపై పడడంతో చేతికొచ్చిన పంట దగ్ధమైన ఘటన అలంకానిపేటలో శనివారం సాయంత్రం జరిగింది. రైతు దానం ఉప్పలయ్య తన ఎకరం భూమిలో మక్కజొన్న పంట సాగు చేశాడు. పంట చేతికొచ్చిన సమయంలో విద్యుత్ లైన్ తెగిపడడంతో మంటలు అంటుకొని పంట మొత్తం కాలి బూడిదైంది. బాధిత రైతుకు రూ. 1.50 లక్షల నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకుడు మాదాసు రవి కోరారు. కొమ్మాలు, ఉపేందర్, చీకటిరాజు, కృష్ణమూర్తి ఉన్నారు.

ప్రజా సేవ చేసేందుకు అవకాశం కల్పించండి

వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్